1St Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 213 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 29 జూన్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 213 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 29 June 2025 PAGES : 8 PRICE : 3/-

# సీబీఎన్ సీఎంగా ఉంటే క్రిమినల్స్‌కు చోటులేదు

**సాంకేతిక పరిజ్ఞానం వైపు పోలీసులు మళ్లడం శుభపరిణామం**
**వివేకా హంతకులను అప్పుడే అరెస్టు చేస్తే మళ్లీ నేరాలు చేసేవాళ్లా?**
**గుంటూరులో పోలీసుశాఖ ఏఐ హ్యాకథాన్‌లో సీఎం చంద్రబాబు**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 28)**
'పోలీసులు సంప్రదాయం నుంచి సాంకేతిక పరిజ్ఞానం వైపు మళ్లడం శుభపరిణామం. దేశంలో ఎవరూ చేయని విధంగా ఏపీ పోలీసులు హ్యాకథాన్ నిర్వహించడం అభినందనీయం. నేరాలు లేనిచోట అభివృద్ధి వేగవంతమవుతుంది. దీన్ని గుర్తించి సంఘ విద్రోహశక్తులపై ఉక్కుపాదం మోపాం. ఫ్యాక్షనిస్టులు, మాఫియా, రౌడీమూకలను కట్టడి చేశాం. సాంకేతిక పరిజ్ఞానంపై ఎంత శ్రద్ధ పెట్టానో శాంతిభద్రతలు కాపాడటానికీ అంతే ప్రాధాన్యం ఇచ్చా. సీబీఎన్ సీఎంగా ఉంటే రాష్ట్రంలో క్రిమినల్స్‌కు చోటు లేదు. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ఆంధ్రప్రదేశ్‌ను -మిగతా 2లో

## వక్రబుద్ధి మార్చుకోని పాక్.. టెర్రరిస్ట్ శిబిరాల రీ యాక్టివేట్..



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 28)**
పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఇటీవల 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్..పాక్‌లోని ఉగ్రస్థావరాల పై మెరుపు దాడులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహమ్మద్, లష్కరే తొయిబా ఉగ్ర గ్రూపులకు చెందిన పలు కీలక స్థావరాలను భారత సైన్యం నేలమట్టం చేసింది. అయినా తీరు మార్చుకోని దాయాది దేశం ఉగ్రస్థావరాలను మళ్లీ పునరుద్ధరిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లు, శిక్షణా శిబిరాలను తిరిగి స్థాపించడానికి అక్కడి అధికారులు చురుకుగా పని చేస్తున్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్, పాక్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పునర్నిర్మించడానికి ఆ దేశ ప్రభుత్వం, దాని నిఘా సంస్థ ఐఎస్ఐ పెద్ద మొత్తంలో నిధులు సేకరిస్తూ..ఉగ్రసంస్థలకు సహకరిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. ఇతర దేశాలు వైమానిక దాడులకు పాల్పడితే సులభంగా తప్పించుకునే విధంగా నియంత్రణ రేఖ సమీపంలోని దట్టమైన అడవుల్లో ఉగ్రవాద శిబిరాలను నిర్మిస్తున్నట్లు తెలిపాయి. లుని, పుట్వాల్, తైపు పోస్ట్, జమిలా పోస్ట్, ఉమ్రాన్వాలి, చాప్రార్, ఫార్వర్డ్ కహుటా, చోటా చక్, జంగ్లోరా వంటి ప్రాంతాలలో వీటి నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించాయి. ఈ శిబిరాల్లో థర్మల్ ఇమేజర్లు, ఫోలేజ్-పెనెట్రేటింగ్ రాడార్, ఉపగ్రహ నిఘాను ఎదుర్కొనేలా రూపొందించిన అధునాతన సాంకేతిక పరికరాలు అమరుస్తున్నట్లు సమాచారం.

**ఆపరేషన్ సిందూర్..**
భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలే లక్ష్యంగా చేపట్టిన దాడుల్లో బవహల్పూర్(జైషే మహమ్మద్), మురిద్కే (లష్కరే తొయిబా) -మిగతా 2లో

## కాంగ్రెస్‌లో ఎటువంటి వర్గపోరు లేదు: షర్మిల



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 28)**
వైకాపా చేసేది నిజమైన ఉద్యమం కాదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలవిమర్శించారు. జగన్‌కు పనికివచ్చే ఉద్యమాలు మాత్రమే చేస్తారని ఎద్దేవా చేశారు. కాకినాడలో ఆమె మీడియాతో మాట్లాడారు. "కాంగ్రెస్ ఒక మహా సముద్రం. పిల్ల కాలువలన్నీ సముద్రంలో కలవాల్సిందే. పార్టీలో సీనియర్లెవరూ నిరుత్సాహంగా లేరు. ఎటువంటి వర్గపోరు లేదు. అందరం కలిసి పనిచేస్తున్నాం. ఏమైనా సమస్యలుంటే వెంటనే పరిష్కరిస్తాం. పార్టీ బలోపేతం కోసమే జిల్లాల పర్యటనలు చేస్తున్నాం. ప్రజల పక్షాన పోరాటాలు ముమ్మరం చేస్తాం. ఈ రాష్ట్రంలో భాజపాను ఎదిరించే దమ్ము ఒక్క కాంగ్రెస్‌కు మాత్రమే ఉంది" అని షర్మిల అన్నారు.

## ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు: మంత్రి నిమ్మల

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 28)**
ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అరత జగన్‌కు లేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జగన్ ఐదేళ్ల పాలన ఎలా ఉందో ప్రజలు ప్రత్యక్షంగా చూశారని, వైకాపా ప్రభుత్వ హయాంలో ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైందని విమర్శించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి నిమ్మల.. జల్‌జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. అన్నిచోట్లా దోచేసి.. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన చరిత్ర జగన్‌దని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని ఆయన గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం ఈ శతాబ్దపు విడ్డూరమని ఎద్దేవా చేశారు.



## మహా న్యూస్ చానల్ పై దాడిని ఖండించిన పవన్ కల్యాణ్

**హైదరాబాద్‌లోని మహా న్యూస్ కార్యాలయంపై దాడి ఘటన**
**స్పందించిన ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**
**మీడియాపై దాడులు చేయడం సరికాదని హితవు**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 28)**
హైదరాబాద్ లో మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రంగా ఖండించారు. మీడియా సంస్థపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత గర్హనీయమైన చర్య అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన -మిగతా 2లో



## డీల్ కుదరాలంటే.. ఖమేనీని ట్రంప్ మర్యాదగా సంబోధించాలి: ఇరాన్

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 28)**
ఇరాన్ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీని ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను టెహ్రాన్ ఖండించింది. తమతో నిజంగా అణుఒప్పందం కావాలనుకుంటే ఖమేనీని మర్యాదగా సంబోధించాలని ట్రంప్‌నకు ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ సూచించారు. ఖమేనీ హత్యకు గురికాకుండా రక్షించామని, ఆయన కృతజ్ఞత లేనివాడని ఆరోపిస్తూ ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ఖమేనీ ఎక్కడ ఆశ్రయం పొందారో నాకు కచ్చితంగా తెలుసు. ప్రపంచంలో అత్యంతశక్తిమంతమైన అమెరికా, ఇజ్రాయెల్ దళాల చేతుల్లో ఆయన జీవితాన్ని ముగించనివ్వలేదు. నేను అతనిని అతి ఘోరమైన చావు నుంచి రక్షించాను. అయినా, నాకు ధన్యవాదాలు తెలపలేదు' అని ట్రంప్ రాసుకొచ్చారు. ఈసందర్భంగా ఇరాన్‌పై ఉన్న ఆంక్షలను సడలించే విషయాన్ని తాను ఇటీవల పరిశీలించానని తెలిపారు. అయినా, తనపై కోపం, ద్వేషంతో కూడిన ప్రకటనలు వస్తూనే ఉన్నాయని, -మిగతా 2లో





## జులై 2 నుంచి మోదీ 5 దేశాల పర్యటన

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 28)**
ప్రధాని మోదీ జులై 2-9 తేదీల మధ్య విదేశాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ఐదు దేశాలు సందర్శిస్తారు. పర్యటనలో భాగంగా మోదీ బ్రెజిల్‌లో నిర్వహించే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. భారత్, రష్యా, చైనా సహా మొత్తం పది దేశాలు బ్రిక్స్ కూటమిలో ఉన్నాయి. బ్రెజిల్‌తో పాటు ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, నమీబియా దేశాల్లో మోదీ పర్యటిస్తారని విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. మోదీ ముందుగా జులై 2, 3 తేదీల్లో ఘనాలో -మిగతా 2లో



## 47.77 లక్షల రైతు కుటుంబాలకు 'అన్నదాతా సుఖీభవ-పీఎం కిసాన్'

**ధ్రువీకరణ లేని రైతులు వెబ్‌ల్యాండ్‌తో ఆధార్ జత చేసుకోవాలి**
**పోర్టల్ ద్వారా త్వరలో అభ్యర్థనల స్వీకరణ**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 28)**
'అన్నదాతా సుఖీభవ-పీఎం కిసాన్' పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 47.77 లక్షల రైతు కుటుంబాలను అరులుగా గుర్తించామని వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. గ్రామ/వార్డు సచివాలయాల సర్వే ఆధారంగా 98% మందికి ఈకేవైసీ పూర్తయిందన్నారు. ఇంకా 61వేల మందికి పూర్తి చేయాల్సి ఉందని శుక్రవారం ఒక ప్రకటనలో వివరించారు. సొంతభూమి కలిగిన డి.పట్టాదారులు, ఎసైన్డ్, ఈనాం భూముల రైతులను కూడా అరులుగా గుర్తించామని ఢిల్లీరావు పేర్కొన్నారు. వెబ్‌ల్యాండ్‌లో ఆధార్ జత కాకున్నా, తప్పుగా జోడించినా, చనిపోయిన ఖాతాలు, నోషనల్ ఖాతాలు కలిగిన రైతులు రెవెన్యూ అధికారిని సంప్రదించి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం వారికి కూడా సుఖీభవ వర్తింపజేస్తామన్నారు. రైతుల అభ్యర్థనలు స్వీకరించేందుకు త్వరలో అన్నదాతా సుఖీభవ పోర్టల్ అందుబాటులోకి తెస్తున్నామన్నారు. 'భూమిలేని ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతరవర్గాల కౌలు రైతులు గుర్తింపు కార్డు పొందడంతోపాటు -మిగతా 2లో

## 'సుఖోయ్ 30-ఎంకేఐ'ల ఆధునికీకరణపై రష్యా రక్షణ మంత్రితో రాజ్‌నాథ్ చర్చ

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 28)**
చైనాలోని చింగ్‌డావ్‌లో నిర్వహించిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సమావేశంలో పాల్గొన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం రష్యా రక్షణ మంత్రి ఆండ్రియే బెలౌసోవ్‌తో జరిపిన భేటీలో కీలక విషయాలు చర్చకు వచ్చాయి. రెండు బ్యాచిల ఎస్-400 క్షిపణుల సత్వర సరఫరా, భారత్ వద్ద ఉన్న సుఖోయ్ 30-ఎంకేఐ యుద్ధ విమానాల ఆధునికీకరణ, ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే క్షిపణుల తయారీ తదితర అంశాలపై రష్యా రక్షణ మంత్రితో చర్చించారు. భారత్ వద్ద రష్యాలో రూపొందిన 260 సుఖోయ్ 30-ఎంకేఐ విమానాలు ఉన్నాయి. ఈ విమానాలను ఆధునికీకరించాలని భారత్ ఆకాంక్షిస్తోంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌లో సుఖోయ్ విమానాలు కీలక పాత్ర పోషించాయి. ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా భారత రష్యా రక్షణ మంత్రులు ఇరుదేశాల మధ్య రక్షణ సహకారం బలోపేతం చేసే విషయంతోపాటు, సీమాంతర ఉగ్రవాదం తదితర -మిగతా 2లో



## విశాఖలో కొనసాగుతున్న కార్మికుల సమ్మె.. నీటిసరఫరాకు ఆటంకం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 28)**
విశాఖలో మున్సిపల్ పొరుగు సేవల కార్మికుల సమ్మె కొనసాగుతోంది. దీంతో ఏలేరు, తాటిపూడి, గంభీరం, రైవాడ నుంచి వచ్చే నీటిసరఫరాకు ఆటంకం ఏర్పడింది. చర్చలు సఫలం కాకపోవడంతో పొరుగుసేవల సిబ్బంది సమ్మె కొనసాగిస్తున్నారు. దీంతో నీటిసరఫరా బాధ్యతలను సచివాలయ ఉద్యోగులకు జీవీఎంసీ అధికారులు అప్పగించారు.
వేతనాలు పెంచుతూ తీర్మానం చేసినా, అమలులో విఫలమయ్యారని, తక్షణమే వేతనాలు పెంచాలని కోరుతూ మహా విశాఖ నగర పాలక సంస్థ నీటి సరఫరా కార్మికులు సమ్మె చేస్తున్నారు. దీంతో శుక్రవారం నగరంలో నీటి సరఫరా జరగలేదు. శుక్రవారం మధ్యాహ్నం మేయర్, జీవీఎంసీ అధికారులు, యూనియన్ నాయకులు మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. -మిగతా 2లో



**మొదటిపేజీ తరువాయి**

## వక్రబుద్ధి మార్చుకోని పాక్.. టెర్రరిస్ట్ శిబిరాల రీ యాక్టివేట్..

వంటి ఉగ్ర క్యాంపులు నేలమట్టమయ్యాయి. వీటిలో మర్కజ్ తొయిబా మదర్సా అత్యంత కీలకమైంది. దీనిని లష్కరే తొయిబా ప్రధాన కార్యాలయంగా వాడుతుంటారు. ఇక బవహల్పూర్‌లోని ఉస్మాన్ ఓ అలి క్యాంప్ జైషే ఉగ్రవాద సంస్థకు అత్యంత కీలకమైంది. భారత వైమానిక దాడుల్లో 1999లో జరిగిన ఐసీ814 విమాన హైజాక్‌లో కీలక పాత్ర పోషించిన జైషే ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అజహర్ సహా 170మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

## సీబీఎన్ సీఎంగా ఉంటే క్రిమినల్స్‌కు చోటులేదు

నేరరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి' అని పోలీసులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

గుంటూరు శివారులోని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం రాష్ట్ర పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏఐ హ్యాకథాన్ మూడురోజుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు కళాశాలలో ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. హ్యాకథాన్‌లో పాల్గొన్న ఐటీ కంపెనీల ప్రతినిధులు, ఏఐ నిపుణులతో వారి ఆవిష్కరణలపై చర్చించారు. అనంతరం హ్యాకథాన్‌లో పోలీసులు, విద్యార్థులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు.

ఏఐలో ఇది ఆరంభమే

'ఏఐ విషయంలో ఇది ఆరంభమే. ప్రజల డేటాను ఏఐతో విశ్లేషించి సమస్యలకు పరిష్కారం చూపాలి. ఒకప్పుడు కృత్రిమ ఉపగ్రహాల తయారీ, ప్రయోగాలు ప్రభుత్వస్థాయిలో ఉండేవి. ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులూ తయారుచేస్తున్నారు. స్పేస్ సిటీ ఏర్పాటుద్వారా మనమే సొంతంగా ఉపగ్రహ ప్రయోగాలు చేసే అవకాశం కల్పిస్తాం. గతంలో ఐటీ గురించి మాట్లాడినట్లు ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నారు. అమెరికాలో సిలికాన్ వ్యాలీ... ఇక్కడ క్వాంటమ్ వ్యాలీ. థింక్ గ్లోబల్లీ.. యాక్ట్ గ్లోబల్లీ... వర్క్ లోకల్లీ అనే నినాదం అందిపుచ్చుకోవాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

మేధోశక్తితో తెలివిగా పనిచేయాలి

'రేపు జరిగేది ఈరోజే ఆలోచిస్తా. ప్రస్తుతం పనితీరు మారింది. ఇంటివద్దే పనిచేసే వెసులుబాటు వచ్చింది. నాలెడ్జి ఎకానమీలో తెలుగువారు నంబర్ వన్‌గా ఉండాలనేది నా ఆకాంక్ష. ఆ దిశగా ప్రయత్నం చేస్తున్నా. ఐఓటీ, రోబో, సెన్సర్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజాజీవనం సులువైపోయింది. ర్యాపిడో వ్యవస్థాపకులు గుంటూరుకు చెందిన వారే. యాప్ ద్వారా వాహన యజమానులు, ప్రయాణికులను అనుసంధానం చేస్తున్నారు. ఇలా వినూత్నంగా ఆలోచిస్తే ప్రపంచాన్ని పాలించే అవకాశం మన ముందే ఉంది. ఏఐ వస్తే ఉద్యోగాలు పోతాయని కొందరు అంటున్నారు. అది సరికాదు. రాష్ట్రంలో ప్రతి ఇంటినీ జియో ట్యాగింగ్ చేస్తున్నాం. స్మార్ట్ వర్క్ నేర్చుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోనూ డేటాబ్యాంక్ ఉంటుంది. అది సంపద. గతంలో ఐటీని ప్రమోట్ చేశాం. ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ ద్వారా తెలుగువారి సత్తా చాటబోతున్నాం" అని చంద్రబాబు ఆకాంక్షించారు.

## మహా న్యూస్ చానల్ పై దాడిని ఖండించిన పవన్ కల్యాణ్

విడుదల చేశారు.మీడియా సంస్థలు ప్రసారం చేసే వార్తలు లేదా కథనాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని తెలియజేయడానికి నిర్దిష్టమైన, ప్రజాస్వామ్యబద్ధమైన పద్ధతులు ఉంటాయని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఆ మార్గాలను అనుసరించకుండా, నేరుగా కార్యాలయాలపై దాడులకు దిగడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని తెలిపారు.మహా న్యూస్ ఛానెల్‌పై జరిగిన ఈ దాడిని ప్రజాస్వామ్యాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. మీడియా గొంతును నొక్కే ఇలాంటి ప్రయత్నాలను సహించరాదని పేర్కొన్నారు.

ఈ ఘటనపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. దాడికి బాధ్యులైన వారిని గుర్తించి, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పవన్ కల్యాణ్ సూచించారు.

## డీల్ కుదరాలంటే.. ఖమేనీని ట్రంప్ మర్యాదగా సంబోధించాలి: ఇరాన్

అందుకే ఆంక్షల నుంచి ఉపశమనం కలిగించే విషయాన్ని విరమించుకున్నానని వెల్లడించారు.

ఖమేనీని ఉద్దేశిస్తూ ట్రంప్ చేసిన పోస్టుపై ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ స్పందిస్తూ.. ఖమేనీని అగౌరవంగా సంబోధించడాన్ని ఆయన ఖండించారు. ట్రంప్ నిజంగా తమతో ఒప్పందం జరగాలని భావిస్తుంటే తమ సుప్రీం లీడర్‌ను మర్యాదగా సంబోధించాలని సూచించారు. లక్షలమంది ఖమేనీ మద్దతుదారుల మనోభావాలను దెబ్బతీయొద్దంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇరాన్ ప్రజలు తమ ధైర్యాన్ని ప్రపంచానికి చూపారన్నారు. ఇజ్రాయెల్‌కు మరో దారి లేక ట్రంప్ వద్దకు పరుగెత్తుకెళ్లిందన్నారు.

ఖమేనీ హత్యకు బెదిరింపులు..

ఇదిలాఉండగా.. ఖమేనీని హత్య చేస్తామంటూ అమెరికా, ఇజ్రాయెల్‌లు బహిరంగంగా బెదిరింపులకు పాల్పడటంపై ఇరాన్ తీవ్రంగా మండిపడింది. ఇది ఉగ్రవాదానికి స్పష్టమైన ఉదాహరణ అని ఐక్యరాజ్యసమితిలోని ఇరాన్ శాశ్వత ప్రతినిధి ఆరోపించారు. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఐరాసలో కోరారు.

## జులై 2 నుంచి మోదీ 5 దేశాల పర్యటన

పర్యటిస్తారు. ప్రధాని హోదాలో మోదీ ఘనా సందర్శించడం ఇదే ప్రథమం. ట్రినిడాడ్ అండ్ టొబాగోలో ఆయన ఆ దేశ అధ్యక్షుడు క్రిస్టిన్ కార్లా కంగాలూతో పాటు ప్రధానమంత్రి కమ్లా పర్సాద్ బిస్సెస్సార్‌తో సంప్రదింపులు జరుపుతారు. 1999 అనంతరం భారత ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగోలో పర్యటించడం ఇదే ప్రథమం. అర్జెంటీనాలో ఆయన రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు సహజవాయువు, పునరుత్పాదక విద్యుత్తు వంటి అంశాల్లో ద్వైపాక్షిక భాగస్వామ్యంపై సంప్రదింపులు జరుపుతారు. అనంతరం ఆయన బ్రెజిల్‌లో పర్యటిస్తారు. ప్రధానమంత్రి మోదీ బ్రెజిల్ దేశాన్ని అధికారికంగా సందర్శించడం ఇది నాలుగోసారి. చివరగా మోదీ నమీబియా దేశంలో పర్యటిస్తారు. నమీబియా అధ్యక్షుడు నెటుంబో నంది నదైత్వాతో అధికారిక చర్చలు నిర్వహిస్తారు.

## 47.77 లక్షల రైతు కుటుంబాలకు 'అన్నదాతా సుఖీభవ-పీఎం కిసాన్'

ఈ-పంటలో పేరు నమోదు చేసుకోవాలి. అరత మేరకు వీరికి లబ్ధి కల్పిస్తాం. అక్టోబరు, 2026 జనవరి నెలల్లో రెండు విడతలుగా కౌలు రైతులకు అన్నదాతా సుఖీభవ-పీఎం కిసాన్ మొత్తాన్ని అందిస్తాం' అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తన వాటా నిధులు విడుదల చేయగానే రాష్ట్రం ప్రభుత్వం కూడా రైతుల ఖాతాలో నిధులు జమ చేసేందుకు సిద్ధంగా ఉంది.

## విశాఖలో కొనసాగుతున్న కార్మికుల సమ్మె.. నీటిసరఫరాకు ఆటంకం

మేయర్ పీలా శ్రీనివాసరావు, మంచినీటి సరఫరా పర్యవేక్షక ఇంజినీర్ కేవీఎన్ రవి, అదనపు కమిషనర్ ఎస్ఎస్.వర్మ, వ్యయ పరిశీలకులు వాసుదేవరెడ్డి, గ్రేటర్ విశాఖ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎం.ఆనందరావు చర్చల్లో పాల్గొన్నారు. వేతనాలు పెంచాలని కోరుతూ జూన్ 10న సమ్మె చేయడానికి నిర్ణయించగా, 10 రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన అధికారులు... జూన్ నెలకు సంబంధించి మళ్లీ పాత వేతనాలతోనే బిల్లులు సిద్ధం చేస్తుండటంతో సమ్మెకు దిగామని ఆనందరావు వివరించారు.

## 'సుఖోయ్ 30-ఎంకేఐ'ల ఆధునికీకరణపై రష్యా రక్షణ మంత్రితో రాజ్‌నాథ్ చర్చ

భౌగోళిక రాజకీయ విషయాలపై దృష్టిసారించారని భారత రక్షణశాఖ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. చర్చల సందర్భంగా ఆండ్రే బెలూసోవ్ పహల్గాం ఉగ్రదాడిపై భారత్‌కు సంఘీభావం తెలిపారు. "ఇటీవలి కాలంలో ఇరు దేశాల నేతల మధ్య జరిగిన అతి కీలక సమావేశం ఇది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రక్షణ ఉత్పాదన పెంపొందించాల్సిన ఆవశ్యకత పెరిగిన నేపథ్యంలో ఈ సమావేశం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది" అని రక్షణ శాఖ తన ప్రకటనలో పేర్కొంది.

## నాల్గో తరగతి ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జూన్ 28)

దోర్నాల మండలం వై చెర్లోపల్లి ఏపీ మోడల్ హై స్కూల్ లో పనిచేస్తున్న నాల్గో తరగతి ఉద్యోగస్తులకు జీతాలు ఆలస్యం అయి ఇబ్బంది పడుతున్న సందర్భంగా ఈ విషయం పై కలెక్టర్, జిల్లా విద్యా శాఖ కలిసి వారి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వారికి రోజువారీ వేతనం అందించాలని ఆదేశించారు. దీంతో ఎరిక్షన్ బాబు కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా విద్యా శాఖ అధికారి కిరణ్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## వేలం కేంద్రంలో రైతుల నిరసన వేలంను ఆపిన రైతులు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 28)

లో గ్రేడ్ పొగాకు కొనుగోలు చేయాలని కందుకూరు పామూరు రోడ్ లోని 27 వేల కేంద్రంలో పొగాకు. కు సరైన ధరలు ఇవ్వడం లేదని, లో గ్రేట్ కొనుగోలు చేయడం లేదని, నో బిడ్లు వేస్తున్నారంటూ రైతులు పొగాకు వేలంను నిలిపివేశారు. సరైన ధరలు ఇచ్చేంత వరకు పొగాకు కొనుగోలు చేయవద్దని రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

### ఉచిత వైద్యం - వైద్య, విద్య అనే హామీని తుంగలో తొక్కటానికి పాల్పడిన కూటమి ప్రభుత్వం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

కూటమి ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన అందరికీ ఉచిత వైద్యం - వైద్య, విద్య అనే హామీని తుంగలో తొక్కటానికి పాల్పడిందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ విమర్శించాడు. శనివారం నాడు ఒంగోలులోని మాదాల నారాయణ స్వామి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాజశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం జాతీయ వైద్య మండలి అనుమతితో రాష్ట్రానికి 17 మెడికల్ కళాశాలని మంజూరు చేయించిందన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం వాటిని కొనసాగించాల్సినపోయి (పిపిపి) ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతోటి ఆ 17 వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేయాలని చూస్తుంది అన్నారు. అంతేగాక కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములను 66 సంవత్సరాల లీజు పేరుతోటి ప్రైవేటు వ్యక్తులకు కారు చౌకగా అమ్మాలని చూస్తుందన్నారు. ఈ విధానాల వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద ప్రజలు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. జీవో నెంబర్ 107, 108 ద్వారా సెల్ ఫైనాన్స్ కోర్సు విధానం అమలు చేయడం వల్ల ఎస్సీ ఎస్టీ బీసీ పేద విద్యార్థి నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. నారా లోకేష్ గారి యువగలం పాదయాత్రలో మేము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఈ జీవోలను రద్దు చేసి 100% సీట్లను పేద విద్యార్థులకు ఇస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. ఈ విధానం అమలు అయితే దాదాపు 50% సీట్లు యాజమాన్యాల చేతుల్లోకి పోయే ప్రమాదం ఉందని, తక్షణమే దీనిని విరమించుకోవాలని, లేదంటే ప్రైవేట్ కళాశాల ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు జిల్లా కార్యదర్శి జే వెంకటేష్, నగర అధ్యక్షులు వి కోటి, నాయకులు వెంకటకృష్ణ, శీను, సురేష్, తదితరులు పాల్గొన్నారు.




## డ్వాక్రా సంఘాల సభ్యులకు వేగంగా సేవలు

### మెప్మా ఆర్పీలకు ట్యాబులు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూన్ 28)



డ్వాక్రా సంఘంలోని సభ్యులకు సేవలు వేగవంతంగా అందించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం డిజిటల్ విధానాన్ని అమలు చేయడం హర్షనీయమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. శనివారం వినుకొండ మునిసిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన మెప్మా ఆర్పీలకు టాప్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లోని మహిళల ఆర్థిక స్వాలంబనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళా సంఘాల వివరాలను ఆన్లైన్లో పొందుపరచుటకు ప్రభుత్వం ట్యాబులు అందజేసింది అన్నారు. గతంలో మహిళలు అడుగు బయట పెట్టాలంటేనే భయపడే పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సంస్కరణల వల్ల నేడు మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అంటే సీఎం చంద్రబాబు నాయుడు ఘనతేనన్నారు. ఆర్పీలు గతంలో అన్ని మాన్యువల్ గా పనిచేసేవారిని, ఇప్పుడు టాబ్స్ ద్వారా డిజిటలైజేషన్ అవుతుందని, డ్వాక్రా సంఘాల సభ్యుల పని వేగంగా సులభంగా మారుతుందన్నారు. ప్రతి ఇంట్లో ఒక్క ఎంటర్ ప్రేన్యూరో ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం ఆర్పీలకు లాప్టాప్ పంపిణీ ద్వారా డ్వాక్రా సంఘాల్లోనూ టెక్నాలజీ వినియోగం మరింత పెరుగుతుందని చెప్పారు. ఆర్పీలు టాబ్స్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

## పీడీ కి ఫిర్యాదు చేసిన కార్యకర్త

### బలవంతంగా రాజీనామా చేయించారంటూ వాపోయిన అంగన్‌వాడీ కార్యకర్త



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 28)**

ఓ చిరుద్యోగి స్థానిక ప్రాజెక్టు అధికారుల పై ఏకంగా జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ ఫిర్యాదు చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. అంగన్‌వాడీ కేంద్రంలో పని చేసే ఆయా(హెల్పర్) కు కార్యకర్త పోస్టు ఇప్పించేందుకు తనను భయపెట్టి బలవంతంగా అంగన్‌వాడీ కార్యకర్త ఉద్యోగానికి రాజీనామా చేయించారని కనిగిరి మండలం యడవల్లి అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త రాజేశ్వరి జిల్లా పీడీ కి ఫిర్యాదు చేయడం ఆ శాఖలో చర్చనీయాంశమైంది. యడవల్లి కార్యకర్త రాజేశ్వరిని కొన్ని నెలలుగా కార్యాలయ సహాయకుడితో పాటు ఓ కార్యకర్త తరచూ బెదిరింపులకు గురి చేస్తున్నారు. తరచూ అధికారులను పంపి వేధిస్తున్నారనేది ఆ కార్యకర్త ఆరోపణ. కార్యాలయ సహాయకుడు, బయట కేంద్రం కార్యకర్త వేధింపులతో పాటు గ్రామస్థులు కూడా ఆయాకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్యకర్త రాజేశ్వరిని ఇబ్బందిపెడుతున్నట్లు సమాచారం. బతికి ఉంటే బలుసాకు తిని బతకచ్చన్న సామెతను కుటుంబ సభ్యులు గుర్తు చేసి ఎట్టకేలకు రాజీనామా పత్రాన్ని అధికారులకు ఇచ్చారు. అయితే కొన్ని రోజులుగా తీవ్ర మనస్థాపంతో ఉన్న రాజేశ్వరి ధైర్యం తెచ్చుకుని ప్రాజెక్టు డైరక్టర్ కు శనివారం ఫిర్యాదు చేసింది. అధికారులు, కార్యాలయ సిబ్బందితో పాటు ఓ కార్యకర్త, యడవల్లిలో పని చేసే సహాయకురాలు వేధింపులతో పాటు అధికారులకు లంచాలు ఇవ్వలేక తాను గత్యంతరం లేని పరిస్థితుల్లో రాజీనామా చేయాల్సి వచ్చిందని రాజేశ్వరి పీడీ వద్ద వాపోయినట్లు తెలుస్తుంది. కొన్నేళ్ళుగా (తరువాయి 4లో...)

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 28)**

బాపట్ల పట్టణంలోని 32 వార్డులలో మైక్రో ఫైనన్సర్ల ఆగడలు, హద్దులు మీరుతున్నారని రికవరీ ఏజంట్లు అర్ధరాత్రులు అపరాత్రులు అని లేకుండా ఇళ్ళల్లోకి చొరబడి మరి మహిళలను హింసిస్తున్న మైక్రో ఫైనాన్స్ బాధితులు వాపోతున్నారు. అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు మేకపోతుల ప్రసాద్ మాట్లాడుతూ ప్రైవేట్ బ్యాంకర్ల అగాయిత్యాలు ఘోరాతి ఘోరంగా ఉన్నాయి. మధ్య తరగతి వారు చిన్నాచితక జీవనం సాగించేవారు బ్రతుకుతెరువు కోసం జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపారాల కోసం అప్పుల చేసి జీవనం సాగిద్దామని అనుకునే వారిని టార్గెట్లుగా చేసుకొని ప్రైవేట్ బ్యాంకులు వారి ఏజెంట్ల ద్వారా వారి అవసరాలను ఆసరాగా చేసుకుని అతి తక్కువ వడ్డీలకే రుణాలు ఇస్తామని మభ్యపెట్టి మరి ఫైనాన్సులు అంట కడతారు,చివరకు వ్యాపారాలు అభివృద్ధి చెందకపోవడం వలన, ఆరోగ్య సమస్యల వలన కానీ అప్పులు తీర్చలేని పరిస్థితిలో రికవరీ ఏజెంట్లు ఇళ్ళ మీదకు వచ్చి అర్ధరాత్రి అపరాత్రి అని చూడకుండా మహిళలను ఇష్టానుసారంగా మాట్లాడుతూ వారి బలవన్మరణాలకి కారణం అవుతున్నారని బాపట్ల పట్టణంలోని మహిళలు వాపోతున్నారు. హాయ్,చోళ, ధని, కీర్తన,ఎస్ బి ఎఫ్సి,ఐ డి ఎఫ్ సి,బంధన్ బాంక్ ,,మొదలగు మైక్రో ఫైనాన్స్ లు పేదవారిని రుణ గ్రహీతలను చేసి రుణాలు కట్టలేని పరిస్థితిలో వారికి మరో అవకాశం ఇచ్చి నిదానంగా వసూలు చేసుకోమని ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ మైక్రో ఫైనాన్స్ రికవరీ ఏజెంట్లు మాత్రం యమ భటుల వలె అర్ధరాత్రి దాకా ఇళ్ళ చుట్టూ తిరుగుతూ మహిళలు ఇంట్లో ఉన్న సమయంలో వారు ఏ పరిస్థితిలో ఉన్నారు అని కూడా చూడకుండా తలుపు తీసుకొని ఇంట్లోకి ప్రవేశించడం ఎంతవరకు సమంజసం మహిళలు ఏ పరిస్థితిలో ఉన్నారో పట్టించుకోకుండా మీరు చస్తే మాకేం మా ఈఎమ్ఐ లు కట్టండి అంటూ బెదిరించడం, మీ కోట్లుకు ఇండ్లకు పెయింట్ల్ వేస్తాం మైకుల్లో మీ గురించి అనౌన్స్ చేస్తాం అంటూ రికవరీ ఏజెంట్లుపేద మధ్యతరగతి కుటుంబాల మహిళల పైన వీధి రౌడీ లవలే రౌడీయిజం చలా ఇస్తూన్నారు. బాపట్ల పట్టణ ప్రజలపై ప్రభుత్వం వారు దయవుంచి ఈ ప్రైవేట్ బ్యాంకులు వారి రికవరీ ఏజెంట్లుమైక్రో ఫైనాన్సర్ల బరితెగించి ప్రజల మీద

# వడ్డీల పేరుతో నడ్డి విరుస్తున్న రికవరీ ఏజెంట్లు, మైక్రోఫైనాన్సర్లు, ప్రైవేట్ బ్యాంకులు

**అర్ధరాత్రులు, అపరాత్రులు అని తేడా లేకుండా ఇళ్ళలోకి చొరబడుతున్న రికవరీ ఏజెంట్లు**

**మహిళల మానప్రాణాలకు భయం కలిగించేలా ప్రవర్తిస్తున్న రికవరీలు**

**బయటకు చెప్పుకోలేక పరువుకు భయపడి ఆత్మ అభిమానాన్ని చంపుకోలేక భయభ్రాంతుల మధ్య బ్రతుకుతున్న మహిళలు**

వారిఆగడాలను కట్టించాలని లేకుంటే కుప్పంలో జరిగిన సంఘటనలు బాపట్లలో కూడా జరిగే అవకాశాలు ఉన్నాయని బాపట్ల జిల్లా కలెక్టర్, బాపట్ల జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి రికవరీ ఏజెంట్లు, ప్రైవేట్ బ్యాంకుల వారిని మైక్రో ఫైనాన్న ఆగడాలను కట్టించి పట్టణ ప్రజల బలవన్ మరణాలు జరగకుండా చేయాలని బాపట్లలో పేద మధ్యతరగతి కుటుంబాలను వేధిస్తున్న రికవరీ ఏజెంట్లు ,ప్రైవేట్ బ్యాంకులు ,మైక్రో ఫైనాన్సర్ల ఆగడాలను అదుపు చేయమని వారి కుటుంబాలకు రక్షణ కల్పించమని బాపట్ల జిల్లా కలెక్టర్‌కి బాపట్ల పట్టణ పేద మధ్యతరగతి ప్రజలు విన్నవించుకుంటున్నారని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిమేకల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ పేరు మరియమ్మ, షేక్ ఆబీద జగ్గారపు కల్పన,మువ్వల పల్లవి తదితరులు పాల్గొన్నారు.




## కారు, ఆటోఢీ
## ఇద్దరు మృతి, పలువురికి గాయాలు



**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జూన్ 28)**

మండలంలోని చినారికట్ల జంక్షన్ సమీపంలో శనివారం కారు ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటో బోల్తా పడటంతో ఆటోలో ప్రయాణిస్తున్న మూడమంచు బాలయ్య (54) అక్కడికక్కడే మృతి చెందాడు. మోర నారాయణమ్మ (65) తీవ్ర గాయాలకు గురై మెరుగైన చికిత్స కోసం ఒంగోలుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. ఆటో డ్రైవరు ఆలమూరి చెన్నయ్యకు గాయాలయ్యాయి. కారులో ఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. చీమకుర్తి నుంచి నెమలిగుండ్ల రంగనాయకుల స్వామి ఆలయాన్ని దర్శించుకునేందుకు కారులో వెళుతూ మార్గమధ్యలోని చిన్నారికట్ల జంక్షన్ సమీపంలో కి రాగానే కారు టైరు పంచర్ అవడంతో గొట్లగట్టు వైపు నుంచి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొంది. కాట్రగుంటకు చెందిన మృతుడు బాలయ్యకు ముగ్గురు కూతుర్లు కుమారుడు ఉన్నారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## అధునాతన డ్రోన్ టెక్నాలజీతో నేరాల కట్టడి

**శాంతి భద్రతల పటిష్టతకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట**

**ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక నిఘా**

**ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్**

**పోలీస్ శాఖకు ఆధునిక డ్రోన్ బహూకరణ**

**తాళ్లూరు పోలీస్ స్టేషన్‌కు అందజేత**







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)**

ప్రకాశం జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్ నిర్వహణ, నేరాలు నియంత్రణ, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల నిమిత్తం తాళ్లూరు మండలం, విఠలాపురం కాలనీ చెందిన మారం అనంతరెడ్డి , వైకుంఠ రామాలయం దేవాలయ కమిటీ వారు శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అత్యాధునిక సాంకేతికత కూడిన డీజేఐ ఏఐఆర్3ఎస్ డ్రోన్ కెమెరాను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌కు అందజేశారు. పోలీస్ శాఖ పట్ల సామాజిక బాధ్యత, సేవా దృక్పథాన్ని చూపుతూ, డ్రోన్ ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ బహుకరించబడిన డ్రోన్ ను తాళ్లూరు (తరువాయి 4లో...)

# నూతన సిమెంట్ రోడ్డు ప్రారంభించిన మంత్రి స్వామి, ఎమ్మెల్యే ఉగ్ర

### ఘాట్ రోడ్డును తారు రోడ్డుగా మారుస్తాం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జూన్ 28)**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొండకు వెళ్లే ఘాట్ రోడ్ తారు రోడ్డుగా నిర్మించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. శనివారం మర్రిపూడి నుండి యానాదిపాలెం వరకు రూ.8.50 కోట్లతో నిర్మించిన తారు రోడ్డును, స్వామి వారి సన్నిధిలో రూ.50 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల పట్ల తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమ కోసం పాటుపడుతుందని తెలిపిన మంత్రి డోలా వీరాంజనేయ స్వామి అన్నారు. లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం మరెన్నో పనులు చేపడుతున్నమని దేవస్థానానికి వెళ్లే భక్తులు లకు రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో త్వరలో ఘాట్ రోడ్ కూడా పూర్తి చేస్తామని చెప్పారు. మండలంలో ఇంకా అభివృద్ధి పనులు చెప్పాదుతామని మంత్రి ప్రజలకు తెలియజేశారు. హిందూ ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అన్ని మతాలకు అన్ని కులాలకు సముచిత స్థానం కల్పించి అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మొదటగా మంత్రి స్వామి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని సాదర స్వాగతం పలికి ఘనంగ (తరువాయి 4లో...)





# ఒంగోలు నగర టీడీపీ నూతన అధ్యక్షుడు బండారు మదన్‌కి శుభకాంక్షలు తెలిపిన ఆకుపాటి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

తెలుగుదేశం పార్టీ ఒంగోలు నగర అధ్యక్షుడిగా ఎన్నికైన బండారు మదన్ ను ఒంగోలులోని తన నివాసంలో ప్రకాశం జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొండపి పోలీస్‌స్టేషన్ పరిధిలో గ్రీవెన్స్





(షణ్ముఖ వెలుగు, కొండపి, జూన్ 28)

కొండేపి సర్కిల్ పరిధిలోని కొండేపి, మర్రిపూడి, పొన్నలూరు పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న సిబ్బంది యొక్క సమస్యలపై కొండపి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సోమ శేఖర్ గ్రీవెన్స్ డే నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్నారు. సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని, కుటుంబ పరంగా సమస్యలు లేకుండా చూసుకోవాలని, పిల్లల చదువుపరంగా జాగ్రత్త వహించాలని, ఉద్యోగ పరంగా ఏదైనా సమస్యలు ఉన్న శాలరీ సంబంధించిన సమస్యలు ఉన్న అటువంటి సమస్యలను ప్రకాశం జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కరిస్తామన్నారు.

# ఇండక్షన్ స్టవ్ కుక్కర్‌లు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 28)

కనిగిరి మండల 102 అంగన్‌వాడీ కార్యకర్తలందరికీ ఇండక్షన్ స్టవ్, కుక్కర్‌ల పంపిణీ కార్యక్రమం శనివారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొనాల్సి ఉండగా అత్యవసర



పనివలన పాల్గొనలేదు. కార్యక్రమం వాయిదా వేయకుండా నిర్వహించమని ఆదేశించారు. కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పాల్గొని అంగన్వాడి కార్యకర్తలు అందరూ అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పౌష్టికాహారం పంపిణీ చేస్తూ, పౌష్టికాహార లోపాన్ని తగ్గించేలా చేయాలని, క్షేత్రస్థాయిలో బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. మొత్తం 102 మంది అంగన్వాడి టీచర్లకు ఇండక్షన్ స్టవ్, కుక్కర్ లు పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో కనిగిరి సిడిపిఓ సరోజినీ, వెలిగండ్ల సిడిపిఓ కృపావరం, సూపర్వైజర్లు పద్మజ, జరీనా, పార్వతి, ధనలక్ష్మి, మల్లేశ్వరి, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

# మిరియం శ్రీనివాసులు అరెస్టు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 28)

విండో సోలార్ సిస్టం ప్రాజెక్ట్ సమీకరిస్తున్న భూ సేకరణ కార్యక్రమానికి వ్యతిరేకంగా ఆదివారం ఉదయం కరేడు ర్యాంపు వద్ద హైవే దిగ్బంధనంకు కరేడు గ్రామానికి చెందిన మిరియం శ్రీనివాసులు పిలుపునిచ్చాడు. ఈ నేపథ్యంలో మిరియం శ్రీనివాసులును శనివారం రాత్రి ముందస్తు చర్యలో భాగంగా 170 బిఎన్ఎస్ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు అరెస్టు చేశారు.

# నూతన సిమెంట్ రోడ్డు ప్రారంభించిన మంత్రి స్వామి, ఎమ్మెల్యే ఉగ్ర





శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో పిఆర్ ఈఈ వై కోటేశ్వరరావు, డి రవిబాబు, స్పెషల్ డి ఈ చిలుకూరి శ్రీధర్‌రెడ్డి, జేఈ ప్రసాద్‌రావు, సీఐ సోమశేఖర్, ఎంపీడీవో జగదీష్, సీనియర్ టిడిపి నాయకులు యర్రమోతు శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి సభ్యులు తుళ్లూరి నరసింహారావు, జిల్లా తెలుగు రైతు అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంతు హనుమారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సారెడ్డి పుల్లారెడ్డి, నర్సారెడ్డి వెంకటరెడ్డి, సారెడ్డి యోగిరెడ్డి, బిఎల్ఎన్ శాస్త్రి, పాలడుగు రమేష్, పొదిలి శ్రీను, ఆలయ ఈఓ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి స్వామి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిలకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పని భారం తగ్గించండంటూ పంచాయతీ కార్యదర్శుల కలెక్టరేట్ వద్ద ధర్నా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం కుల్పీ మేరకు పని భారం తగ్గించాలంటూ జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు శనివారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ, పంచాయితీ రాజ్ కమిషనర్ ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ లో చెత్త సేకరణ, క్లోరినేషన్ పై పంచాయతీ కార్యదర్శులు అందరూ ఉదయం 6 గంటలకే గ్రామపంచాయతీలో కార్యదర్శులు ఉండాలని, క్లోరినేషన్ చేసేటప్పుడు, ఇంటింటికి చెత్త సేకరణ చేసేటప్పుడు దినపత్రికలు చేత పట్టుకొని నోటి క్యాంప్ ఫోటోతో దిగాలని పేర్కొనటం అన్యాయమన్నారు. ఇలా ఆదేశాలు ఇవ్వటం పంచాయతీ కార్యదర్శుల నిజాయితీని అవమానించటమేనని పేర్కొన్నారు. సిపిఆర్ వ్యాఖ్యలు మానవ హక్కులను హరించేలా ఉన్నాయన్నారు. పంచాయతీ కార్యదర్శుల మనోభావాలు దెబ్బ తినేలా ఉన్నాయన్నారు. సిపిఆర్ వచ్చినప్పుడు నుండి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని దేశంలోనే ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ గర్వించేలా పంచాయతీ కార్యదర్శులు పని చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు గ్రామ సభలో నిర్వహించడం ద్వారా గిన్నిస్ బుక్ రికార్డు మరియు ఈ మధ్య జరిగిన యోగాంధ్ర చేయడంలో కూడా రాష్ట్రం వరల్డ్ రికార్డు సృష్టించడంలో పంచాయతీ కార్యదర్శులు ఎంతో కీలకంగా పని చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో గ్రామాలు దేశవ్యాప్తంగా సరిపోల్చికున్నప్పుడు పంచాయతీ కార్యదర్శులకు కృషి సేవల ద్వారా మెరుగైన అభివృద్ధి వైపు దూసుకుపోతున్నాయన్నారు. కానీ రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులకు సొంత మండలంలో పోస్టింగులు ఇవ్వడం లేదన్నారు. అధిక భాగం నివాసానికి దూరంగా 50 నుండి 100 కిలోమీటర్ల దూరంలో విధులు నిర్వహిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులను దృష్టిలో ఉంచుకొని సిపిఆర్ చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఇటీవల కాలంలో గ్రామపంచాయతీలో అన్ని రకాల సర్వేలు, స్వర్ణ పంచాయితీ పనులు, ఇంటి పన్నుల వసూళ్లు, పి ఆర్ వన్ యాప్, గ్రామ సచివాలయ సర్వేలు, రెవెన్యూ వారి పి జి ఆర్ ఎస్ పనులు, గ్రామ సభలు, గ్రామ పంచాయతీ సమావేశాలు, గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, ఎన్నికల విధులు, ప్రోటోకాల్ విధులు ఇలా చాలా రకాల పనులు పంచాయతీ కార్యదర్శులు మాత్రమే చేస్తున్నారన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రైమరీ డ్యూటీ శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, స్ట్రీట్ లైట్స్ లను సక్రమంగా సమర్థవంతంగా నిర్వహించడమే అన్నారు. ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులు అందరూ ఉద్యోగ నిర్వహణలో విపరీతమైన ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఉదయం ఆరు గంటల నుండి పారిశుధ్య పనులతో మొదలుకొని, గ్రామ వార్డు సచివాలయ వారి సర్వేలు, మీటింగులు, వాట్సప్ మెసేజ్ లు, స్వీట్ షీట్, వివిధ యాప్స్ లో ఫోటో, వీడియో అప్డేట్లు వీటి నిమిత్తం ప్రజల మొబైల్ ఫోన్ల నుండి ఓటిపి మెసేజ్లు సేకరణ వంటి సమాచారం కోసం ముందస్తు ప్రణాళిక లేకుండా, అనుకున్నప్పుడు అత్యవసరంగా ఆదేశించడం వలన పంచాయతీ కార్యదర్శులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతూ అకాల మరణం చెందుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ కాళిదాసు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఎన్ బెన్హర్, ట్రెజరర్ శేషన్న తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న ప్లాట్లలో పరిశ్రమల ఏర్పాటుకు ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

జిల్లాలోని పారిశ్రామిక పార్కులలో ఖాళీగా ఉన్న ప్లాట్లలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి ఉన్నవారు ముందుకు రావచ్చు అని ఏ.పీ.ఐ.ఐ.సీ. జోనల్ మేనేజర్ శ్రీ.మదన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలు సమీపంలోని గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్, గిద్దలూరు ఇండస్ట్రియల్ పార్కు, రాగమక్కపల్లి, మాలకొండాపురం, చందలూరులోని ఎం.ఎస్.ఎం.ఈ. పార్కులలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఖాళీ ప్లాట్లు అందుబాటులో ఉన్నట్లు ఆయన ప్రకటించారు. మరిన్ని వివరాలకు 9133399851 ఫోన్ నెంబర్లో సంప్రదించవచ్చని చెప్పారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపీఐఐసీ.ఇన్ అనే వెబ్ సైట్ లో కూడా పరిశీలించవచ్చని తెలిపారు.

# అధునాతన డ్రోన్ టెక్నాలజీతో నేరాల కట్టడి

పోలీస్ స్టేషన్‌కు జిల్లా ఎస్పీ అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని, ఆధునిక పరికరాల సహాయంతో నేరాల నివారణకు చర్యలు ముమ్మరం చేస్తున్నామన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని చైన్ స్నాచింగ్‌లు, ఈవ్ టీజింగ్, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, అసాంఘిక కార్యకలాపాలకు అనుకూలమైన శివారు ప్రాంతాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలు వంటి ప్రదేశాలను ముందుగా గుర్తించి, అక్కడ డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్, వివిధ విఐపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ మానిటరింగ్, సుదూర గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యక్తుల కదలికలపై నిఘా, ముఖ్యంగా మనుషులు వెళ్ళలేని ప్రదేశాల్లో డ్రోన్స్ తో నిఘా పెట్టేందుకు డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.

# పీడీ కి ఫిర్యాదు చేసిన కార్యకం

కనిగిరి, వెలిగండ్ల ప్రాజెక్టులలో సీనియర్ సహాయకుడు అవినీతికి అడ్డే లేదనే విమర్శలున్నాయి. కనిగిరి ప్రాజెక్టులో అంగన్‌వాడీ హెల్పర్‌లతో రాజీనామాలు చేయించిన సంఘటనలు లేకపోలేదు. ఆ విషయాలు పాలకుల దృష్టికి వెళ్ళడంతో అధికారులను చీవాట్లు పెట్టడంతో రాజీనామా లేఖలను చించేశారు. ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ టీచర్ల ఉద్యోగ విరమణ దగ్గరలో ఉన్నా కార్యకర్తల సెంటర్లకు విద్యార్హత ఉన్న ఆయాలను బదిలీ చేస్తామని లక్షల్లో డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలున్నాయి. ఖాళీ పోస్టుల నియామకంలో ముందుగా కలిసిన వారికి రోస్టర్‌తో పని లేకుండా వారికి నచ్చిన కేటగిరి వారికి రిజర్వేషన్లు కేటాయించి నోటిఫికేషన్ ఇవ్వడంలో కనిగిరి ప్రాజెక్టు సిబ్బంది చేతివాటం ప్రదర్శించారనే విమర్శలు ఉన్నాయి. అంతే గాక కార్యకర్త పోస్టులు ఖాళీగా ఉన్నా అంగన్‌వాడీ కేంద్రాల్లో బిల్లులుకు సంబంధించి వారి అనుయాయుల అకౌంట్లకు నిధులు మళ్లించారనే ఆరోపణలు లేకపోలేదు. ఇటీవల పీసీపల్లి మండలం గోపవరపు వారి పల్లెలో కొన్నేళ్లుగా మా కేంద్రం బిల్లులు ఎవరికి వేశారో తెలియడం లేదని విలేకరుల వద్ద వాపోవడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, నూతన పీడీ కనిగిరి ప్రాజెక్టులో జరుగుతున్న అక్రమాల పై పూర్తి స్థాయి విచారణ జరపాలని కనిగిరి ప్రాంత ప్రజలు కోరుతున్నారు. కార్యకర్త ఫిర్యాదు విషయమై సిడిపిఓ సరోజినిని వివరణ కోరగా ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనన్నారు. రాజీనామా చేసేందుకు వచ్చిన రాజేశ్వరిని తాను నచ్చజెప్పినా వినకుండా రాజీనామా లేఖను ఇచ్చి వెళ్లిందన్నారు. కార్యాలయ సహాయకుడు అవినీతి, అక్రమాలు తన దృష్టికి రాలేదని, అవినీతికి ఆస్కారం లేకుండా చూసుకుంటామన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

మంగమూరు రోడ్డు మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్‌ను పలువురు మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మద్దిపాడు మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరావు, మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు, మద్దిపాడు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్), మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### మాలకొండ పై జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన

### అన్నదాన సత్రంలో భక్తులకు అందుతున్న సౌకర్యాల పై వివరాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 28)

వలేటివారిపాలెం మండలంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో శనివారం మధ్యాహ్నం స్వామివారిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదాలను ఎమ్మెల్యే కి అందజేశారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఆలయ పరిసరాల్లోని తాగునీటి ప్లాంట్, క్యూలైన్ షెడ్లు, విశ్రాంతి మండపాలు, , పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అన్నదాన సత్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడ భోజనం చేస్తున్న భక్తులతో అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు అందించే ప్రసాదాల నాణ్యత లోపాలు లేకుండా స్వచ్ఛమైన ఆహార పదార్థాలు అందించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చంద్రశేఖర్ , వలేటివారిపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ఇతర పార్టీ నాయకులు, ఆలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.







# పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు వరిస్తాయి

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
లింగసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా
ఎస్సీ నాయకుడు పూరిమెట్ల గురునాథం ఎంపిక
పట్టణ పార్టీ అధ్యక్షుడిగా తిరిగి దామా మల్లేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నిక
నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలుగా కల్లూరు శైలజ
పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలుగా ముచ్చు లక్ష్మీరాజ్యం
పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణం పరిశీలకుల సమక్షంలో ఏర్పాటు















(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 28)

తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు వరిస్తాయని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జెండా పట్టిన ప్రతీ కార్యకర్తకు న్యాయం జరుగుతుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంస్థాగత కమిటీల ఏర్పాటు కార్యక్రమం జరిగింది కార్యక్రమానికి పరిశీలకులుగా కుసుమ కుమారి మోపాడు రిజర్వాయర్ చైర్మన్ పరిశీలిలకులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కోసం , నా గెలుపు కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని అన్నారు. పార్టీలో క్రియాశీలకంగా బాధ్యతలు పోషిస్తూ ప్రతిపక్షంలో ఆటుపోట్లు ఎదుర్కొన్న వారికి పదవులు వాటంతట అవే వస్తాయని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ కోసం కష్టపడ్డ అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తామని, పార్టీ నాయకులకు కార్యకర్తలు అందరూ కలిసి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. లింగసముద్రం మండల అధ్యక్షుడుగా సామాజిక సమీకరణలో భాగంగా ఎస్సీ వర్గానికి చెందిన నాయకులు వారికి అవకాశం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. లింగసముద్రం మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా కొంతమంది పోటీపడగా పూరిమెట్ల గురునాథంను మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్ణయంతో అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. అలాగే కందుకూరు పట్టణ పార్టీ నుంచి గత అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావును కొనసాగించాలని పట్టణ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆమోదించారు. కందుకూరు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలుగా కల్లూరి శైలజాను, మరియు పట్టణ మహిళా అధ్యక్షురాలుగా ముచ్చు లక్ష్మీ రాజ్యం ను నియోజకవర్గ మహిళ పార్టీ నేతలు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పూరిమెట్ల గురునాథం మరియు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరు శైలజ, పట్టణ మహిళ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కమిటీల ఎన్నిక పరిశీలకులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో సంస్థాగత నిర్మాణం పార్టీ కమిటీలు ఒక పద్ధతి ప్రకారం అందరూ నిర్ణయం మేరకు మాత్రమే జరుగుతాయని కమిటీల పరిశీలకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన మండల అధ్యక్షులు , నియోజకవర్గ, పట్టణ తెలుగు మహిళ అధ్యక్షులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి నియోజకవర్గ పరిశీలకులు కే కుసుమ కుమారికి, పామూరు మండలం మోపాడు రిజర్వాయర్ అధ్యక్షులు చుండి కొండయ్యకి, తమ ఎంపిక సహకరించిన మండల పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. తమపై నమ్మకంతో ఈ పార్టీ పదవులకు ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి యువ నాయకులు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన పార్టీ నేతలు తెలిపారు.

# కరేడు రైతులను ఎలాంటి నోటీసులు లేకుండా స్టేషన్‌కు తీసుకెళ్లడం చట్ట వ్యతిరేకం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 28)

భూమిని నమ్ముకున్న రైతులు వ్యవసాయం మీద ఆధారపడుతున్న అన్ని వర్గాలు సోలార్ ప్రాజెక్టు కోసం పచ్చని మామిడి తోటలను పంట పొలాలను ఇవ్వడాన్ని నిరసిస్తూ ఉద్యమాలు చేస్తున్న సంఘంలో పోలీసులు అణిచివేయాలన్న రెచ్చగొట్టే ధోరణితో ఊళ్ళలో పడి రైతులను స్టేషన్లకు తీసుకుపోవడం అంటే చట్టవిరుద్ధంగా వెళుతున్నట్లేనన్నారు. భూమి పోతున్న అన్న భయంతో ఉపాధి పోతుందన్న భయంతో ఆందోళనలో ఉన్న రైతులను అర్థం చేసుకొని సంయమనం పాటించాల్సిన పోలీసు వ్యవస్థ రాజకీయ పార్టీల కోసం ముఖ్యంగా ఒక కార్పొరేట్ వ్యక్తి కోసం పనిచేయడం దుర్మార్గం అని చెప్పదలుచుకున్నామన్నారు. మొన్న కూడా కందుకూరు అంకమ్మ గుడి విషయంలో జరుగుతున్న కట్టడాల మీద మాట్లాడడానికి ప్రయత్నించిన అమ్ ఆద్మీ పార్టీగా మమ్మల్ని మీడియా సమావేశం కూడా పెట్టొద్దని హుకుం జారీ చేసిన పరిస్థితి అది గడవకముందే కరేడు ప్రాంతంలో రైతులతో వద్దే శోభనాధీశ్వరావుతో కలిపి సమావేశమయ్యామని ఉలవపాడు ఎస్సై ఫోన్లోనే భయపడుతున్న పరిస్థితి ఒక జాతీయ పార్టీకి జోనల్ లీడర్ గా అంతకుమించి ఒక చట్టం తెలిసిన చార్టెడ్ అకౌంటెంట్ గా కందుకూరి అసెంబ్లీ కన్వీనర్ గా ఉన్న నన్నే భయపెట్టే పరిస్థితి అంటే ఇంక సామాన్యులు బక్క చిక్కిన రైతుల విషయంలో ఎలా ముందుకు వెళ్తారో అర్థమవుతుందన్నారు. అధికారులకు మేము మనవి చేసుకునేది తనకు జరిగిన అన్యాయాన్ని ప్రపంచానికి తెలియజేసేలా నిరసన కార్యక్రమాలు చేయడం భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కు అసలు నిరసన కార్యక్రమాలు చేయకూడదు అంటే ప్రజలలో అసహనం పెరిగి అశాంతికి దారి తీస్తే దానికి మీరే బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నామన్నారు. ఇంటూరి నాగేశ్వరరావు ఇప్పుడున్న కరేడు ప్రాంతం రైతులందరూ కూడా గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని గత ప్రభుత్వ అన్యాయంగా తమ భూములను విశ్వేశ్వర్ రెడ్డికి ఇచ్చారన్న కోపంతో మీకు ఓట్లు వేస్తేనే గెలిచారు అన్న సంగతి గుర్తుంచుకోవాలని చెప్పదలుచుకున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు చట్టబద్ధంగా పనిచేయాలన్న బాధ్యతలను గుర్తించి కరేడు ప్రాంత రైతు నాయకులైన మిరియం శ్రీనివాసులని మిగతా రైతు నాయకులను వదిలిపెట్టవలసిందిగా పోలీసులను కోరుతున్నట్లు నేతి మహేశ్వర రావు, అమ్ ఆద్మీ పార్టీ జోనల్ కోఆర్డినేటర్, ఉలవపాడు తెలిపారు.



## ఎమ్మెల్యే ఇంటూరికి కృతజ్ఞతలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 28)

ఉలవపాడు మండలం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ అధ్యక్షునిగా. మూడోసారి ఏకగ్రీవంగా నాకు బాధ్యతలు అప్పగించిన ఉలవపాడు మండలం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరికీ. పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలుగుదేశం పార్టీకి, కార్యకర్తలకు, అండగా నిలుస్తానని. పార్టీని ఇంకా ముందుకు నడిపిస్తానని తెలిపారు. మా కష్టాన్ని గుర్తించి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరికీ అందుబాటులో ఉంటానన్నారు.

## లింగ సముద్రం మండల టిడిపి అధ్యక్షుడు గుర్నాధంకు శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 28)

ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గ టీడీపీ మండల కమిటీ నియామకంలో భాగంగా లింగ సముద్రం మండల టిడిపి అధ్యక్షుడిగా ఎంపికైన పూరిమిట్ల గుర్నాధంకి కందుకూరు నియోజకవర్గ జనసేన జిల్లా కార్యక్రమాల కార్యదర్శి కొణిదెన శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ ఆశయాలు లక్ష్యాల్లో భాగంగా కూటమి పార్టీలను గౌరవించే దిశగా గుర్నాధం గారు టీడీపీ మండల అధ్యక్షుడిగా ఎంపిక కావడం తో శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మొదటి నుంచి టీడీపీ పార్టీకి గుర్నాధం కుటుంబం నిర్విరామంగా కృషి చేశారు. ఎప్పటి నుంచో రాజకీయాల్లో ఆరితేరిన కుటుంబం. గుర్నాధం ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తి. మండల స్థాయి పదవి బడుగు బలహీన వర్గాలకు కేటాయించడం హర్షణీయం. కూటమి పార్టీలైన మా జనసేన బిజెపి పార్టీలను సమన్వయం చేసుకుపోగల సమర్థుడు. నేటి రాజకీయ పరిణామ క్రమంలో మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో కొంతమంది కుయుక్తులను తుత్తునియలు చేసిన అపర చాణక్యుడు కూటమి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారి ఆశయాలు మేరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసిన అన్ని స్థానాల్లో కూటమి పార్టీలు గెలిచేలా జనసేన పార్టీ తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు.

## గురుకుల పాఠశాల పార్ట్ టైం టీచర్ వీరకుమారి మృతి పై మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి దిగ్భ్రాంతి

ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ నుంచి ఎక్స్ గ్రేషియా ఇచ్చి
వీరకుమారి కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి హామీ

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 28)

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గురుకులం పార్ట్ టైం టీచర్ వీర కుమారి మృతి పట్ల రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కృష్ణాజిల్లా బల్లిపర్రు డా.బి ఆర్ అంబేద్కర్ గురుకులం పార్ట్ టైం టీచర్ వీరకుమారి నిన్న పాఠశాల నుంచి తిరిగి ఇంటికి వెళుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మంత్రి వీర కుమారి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వీర కుమారి మృతి బాధాకరం. ఆమె మృతి విద్యార్థులకు తీరని లోటు. ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ నుంచి ఎక్స్ గ్రేషియా ఇచ్చి వీరకుమారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. వీర కుమారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు మంత్రి స్వామి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మహా టీవీ కార్యాలయంపై దాడికి ఏపీడబ్ల్యూజేఎఫ్ ఖండన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

మీడియా కార్యాలయాలపై జరుగుతున్న దాడులను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తీవ్రంగా ఖండించింది. మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై దాడి చేయడం కరెక్ట్ కాదని, మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే వార్తలు, కథనాలపై అభ్యంతరాలు ఉంటే నిరసన తెలపాలని, ఇందుకు భిన్నంగా దాడులకు పాల్పడటం సమంజసం కాదని ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ చిన్న కరిముల్లా, ప్రధాన కార్యదర్శి దాసరి సునీల్ అన్నారు. మీడియాపై దాడులు చేయడం ప్రజాస్వామ్యం కాదని, ఇలాంటి సంఘటనలు మీడియా స్వేచ్ఛను అడ్డుకోవడమే అని అన్నారు.

# ఒంగోలు గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంద్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)
బంగారు వ్యాపారస్తులపై జరుగుతున్న దాడులను నుంచి కాపాడుకోవడం కోసం సంస్థలను రక్షించుకోవడం కోసం ఒంగోలు గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరుగుతుందని సీనియర్ వ్యాపారి వేమూరు శ్రీనివాసులు (బుజ్జి )అన్నారు. నగరంలోని గాంధీ రోడ్డు బంగారు వ్యాపార సంస్థలు మూసివేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ చైర్మన్ తాతా ప్రసాద్ షాపుపై కొల్లుపల్లి సురేష్ బాబు వారి కుమారుడు హనీష్, కొప్పురావూరి హరి ప్రసాదు, కొప్పురావూరి భరత్, తిరుమల వ్యాపారులు వెళ్లి దౌర్జన్యం చేశారని అందుకు నిరసనగా వ్యాపార సంస్థల యజమానులందరూ కూడా బందుకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే అసోసియేషన్ వద్ద కూర్చొని చర్చించుకోవాలి తప్ప ఇలా షాపులపై దాడులు చేయటం సరైంది కాదని, మరొక షాపు మీదకు దాడి జరగకుండా ఉండేందుకు ఈ బందు చేపట్టామని అన్నారు.




గతంలో కూడా ఇలాంటి దాడులు జరిగాయని ఇక చూస్తూ ఊరుకుంటే ప్రతి షాప్ మీద కూడా జరిగే అవకాశం ఉన్నందున తప్పని పరిస్థితుల్లో బందు చేస్తున్నామని పోలీసు అధికారులు కూడా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి వ్యాపార సంస్థలపై దాడులు జరగకుండా చూడాలని కోరారు. బంధు అనంతరం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ను కలిసి వినతి పత్రంలో అందజేశారు. జరిగిన ఘటన గురించి తెలిపారు. ఈ బంద్ కార్యక్రమంలో గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ చైర్మన్ తాత ప్రసాద్, వేమూరి సాయి, మహేష్, పేర్ల మణిదీప్, పేర్ల రమేష్, బంగారు వ్యాపారులు పాల్గొన్నారు.

## విత్తనాల నమూనాలు సేకరణ





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 28)
పొదిలిలో మండల వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు విత్తనాలు, షాపుని తనిఖీ చేసి వారి వద్ద నుంచి అందువాటులో ఉన్న విత్తనాల నుండి 5 నమునాలని సేకరంచి పరీక్ష నిమిత్తం లేబరేటర్‌కు పంపించారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను రైతులకి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో దేవిరెడ్డి శ్రీనివాసులు విత్తన దుకాణ యజమానులను హెచ్చరించారు. రైతులకు కొనుగోలు చేసే ఎరువులు, పురుగు మందులు మరియు విత్తనాలకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని స్పష్టంగా తెలిపారు. కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన అన్ని రకాల ఫారం లు అందుబాటులో ఉంచుకొని మాత్రమే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులు, విక్రయించాలని అలా చేయని యెడల సంబంధించిన దుకాణం లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి షాపులో ధరల పట్టిక, స్టాక్ బోర్డు రైతులకు కనిపించేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## తెలంగాణలో మహా న్యూస్ కార్యాలయం పై బిఆర్ఎస్ పార్టీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు పొనుగుమాటి దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి నరేష్ నందం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)
తెలంగాణలోని మహా న్యూస్ టీవీ కార్యాలయంపై బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడం హేయమైన చర్య టిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష పార్టీ నాయకులు పై ఫోన్ టాపింగ్ పాల్పడినరని అభియోగాలు రావడంతో ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ సిటీ ఏర్పాటు చేయటం జరిగింది. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోన్ టాపింగ్ జరిగిందని మీడియా ముందు మాట్లాడినారు. ఈ విషయం మీద మహా న్యూస్ టీవీ లో రావటముతో బి.ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు మహా న్యూస్ కార్యాలంపై దాడి చేసి కార్యాలయంలోని కార్లు ను ఫర్నిచర్లను ధ్వంసం చేయడం హేయమైన చెర్య. ఈ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి బి ఆర్ఎస్ పార్టీ నాయకుల మీద చట్టపరమైన చర్యలు తీసుకొని, పత్రికా మీడియా స్వేచ్ఛను కాపాడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## పనిభారం తగ్గించాలి



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 28)
మండల పంచాయతీ పరిధిలోని 19 సచివాలయల పంచాయతీ సెక్రటరీలు పని భారం తగ్గించాలంటూ మొబైల్ యాప్‌ల భారం తగ్గించాలని కొండపి మండల ఎంపీడీవో సూపర్డెంట్ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. పని భారం వలన ఎన్నో ఆరోగ్య సమస్యలు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

## మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవలు చిరస్మరణీయం

కనిగిరి అభివృద్ధి కమిటీ చైర్మన్ మల్లికార్జున రావు

పీవీ నరసింహారావుకు ఘనంగా నివాళులర్పించిన ప్రముఖులు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 28)
మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవలు చిరస్మరణీయమని కనిగిరి అభివృద్ధి కమిటీ చైర్మన్ ధూళిపాళ్ల మల్లికార్జునరావు అన్నారు. శనివారం వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో జరిగిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రిగా పివి నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకొని వచ్చి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం జరిగిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభంలో పివి ఆర్థిక విధానాలు వలన భారత ఆర్థిక వ్యవస్థ దెబ్బతినలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా భూ సంస్కరణలు తీసుకుని వచ్చి పేదవాడికి భూములు పంపిణీ చేసిన ఘనత పివి నరసింహారావుకు దక్కిందన్నారు. పీవీ నరసింహారావు దేశానికి చేసిన సేవలు మరిచిపోలేనిదని ఏపీఎన్జీవో అసోసియేషన్ కార్యదర్శి షేక్ అజరత్ అలీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు భారత ప్రధాని కావడం తెలుగువారికి గర్వంగా ఉందని బ్రాహ్మణ సంఘం నాయకులు ధూళిపాళ్ల వీరభద్రయ్య అన్నారు. పివి నరసింహారావు జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని యడవల్లి మాజీ సర్పంచ్ నారపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. ముందుగా మాజీ ప్రధానిపీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు సంగరాజు సాయి మనోజ్, సింగంపల్లి రాంప్రసాద్, సాదు చలపతిరావు, పావని మురళి, సింగరాజు మాలకొండ ఈశ్వరరావు ప్రముఖ వ్యాపారవేత పైడిమర్రి శ్రీనివాసులు, మారెళ్ళ ఉమా కాంత్, వంశి, డివి రమణమూర్తి, సురభి పవన్, మహంకాళి ప్రసాదు, ఆర్వి సుబ్బయ్య, రామసుబ్బయ్య వికలాంగుల హక్కుల వేదిక కార్యదర్శి వేముల మైనర్ బాబు, టిడిపి నాయకులు బొగ్గరపు శ్రీనివాసులు, ప్రజా హక్కుల వేదిక కనిగిరి పట్టణ అధ్యక్షుడు బత్తుల సునీల్, దళిత హక్కుల వేదిక అధ్యక్షుడు గోన దానయ్య, బీసీ సంఘాల నాయకులు పగ్గాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మన అలమారాలో పాతవి, వారి జీవితంలో విలువైనవి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 28)
మన అలమారాలో పాతవి, వారి జీవితంలో విలువైనవి అని కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం అన్నారు. శనివారం మహమ్మద్ సయనా బేగం సహకారంతో కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని కాశిరెడ్డి గిరిజన కాలనిలో పాత, కొత్త దుస్తులు పంపిణి చేశారు. పాత బట్టలు దానం చేయడం వలన పేదవారు, అవసరమైన వారికి సహాయం చేసినట్లవుతుందని అన్నారు. పేదవారికి బట్టల కొనుగోలు భారం తగ్గుతుందని దానం చేయడం వలన మనకు తృప్తి లభిస్తుందని కనిగిరి ఆర్ టి సి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం అన్నారు.దుస్తులు అందించిన డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం దంపతులకు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు తో పాటు కాలనీ వాసులు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత దుస్తులు పంపిణీ కార్యక్రమం ద్వారా సున్నితంగా ఉపయోగించిన దుస్తులను సేకరించి, అవసరమైన వ్యక్తులకు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు పాత దుస్తులను పారవేయకుండా, వాటిని తిరిగి ఉపయోగించే అవకాశం కల్పిస్తారని వాటిని పేదలకు, అవసరమైన వారికి సహాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని 9492413842 నెంబర్ కు తెలియపరిస్తే వెంటనే పాత కొత్త దుస్తులను సేకరించి అవసరమైన పేదలకు పంపిణి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో గుడ్ హెల్ప్ ప్రతినిధులు కుందుర్తి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత గాథ నాటక ప్రదర్శన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)
స్వరాష్ట్ర సాధనకు, స్వధర్మ రక్షణకు పరాయుల పాలన పై పరాక్రమించిన యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత గాథను రంగస్థలి పై డిజిటల్ స్క్రీన్‌తో 60 మంది కళాకారులతో అందరిని అలరించే నాటకాన్ని ఒంగోలులో ఈ నెల 29న ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు అంజయ్యరోడ్ నందు గల ఏకేవీకే కాలేజి నందు ప్రదర్శన ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా మరాఠీ సంఘం అధ్యక్షుడు కాళే వేంకటేశ్వర్లు నేతృత్వంలో మరాఠీ మిత్ర బృందం, ఛత్రపతి శివాజీ మహారాజ్ అభిమానులెల్లరూ మరాఠీ పాలెం శివాజీ విగ్రహం నుండి బైక్ ర్యాలీ బయలుదేరి, 5 గంటలకు అంజయ్యరోడ్ నందు గల ఏకేవీకే కాలేజి వద్దకు చేరి, నాటక ప్రదర్శనను విజయవంతం చేస్తారు. ఈ సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటల నుండి 4.30 గంటల వరకు ఏకేవీకే కాలేజీ హైస్కూల్, ఇంటర్, డిగ్రీ విద్యార్థిని, విద్యార్థులకు ఓరియంటల్ హైస్కూల్ గద్దలగుంట కమిటి వారి అధ్యాపక బృందం నేతృత్వంలో వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించి 5 గంటలకు బహుమతి, ప్రోత్సాహక పత్రాలు ప్రదానం చేస్తారన్నారు. చివరగా సాయంత్రం 6 గంటలకు ఏకేవీకే కాలేజి ఆవరణలో డాక్టర్ రామన్ ఫౌండేషన్ వారి శ్రీ సాయి బాబా నాట్యమండలి, విజయవాడ వారిచే జయహో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ (చారిత్రక నాటకం), సిబిఆర్ ఆకాడమి ఆఫ్ స్పోర్ట్స్, ఎడ్యుకేషన్, విజయవాడ నిర్వహణలో ప్రదర్శింపబడుతుందన్నారు. పై కార్యములను ఆంధ్రకేసరి విద్యా సంస్థలు,ఒంగోలు ఓరియంటల్ హైస్కూల్, గద్దలగుంట, ఒంగోలు వారి సహాయ సహకారములతో కోటీస్, షాపింగ్ మాల్, ఒంగోలు వారి సౌజన్యంతో సంస్కార భారతి, తదితర భావసారుప్య సంస్థల సంయుక్త నిర్వహణలో నిర్వహిస్తారన్నారు. కావున ఈ చక్కటి కార్యక్రమ స్ఫూర్తితో ప్రజల్లెరూ పాల్గొని ఛత్రపతి ఆశయాసాధనలో నిలుస్తారని, పత్రికాముఖంగా ఆకాంక్షించారు.

# తెలంగాణలో మహా న్యూస్ కార్యాలయం పై బీఆర్ఎస్ పార్టీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## ఏపీ ఎడిటర్స్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఉబ్బా అశోక్ బాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)
తెలంగాణలోని మహా న్యూస్ టీవీ కార్యాలయంపై బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడం హేయమైన చర్య అని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష పార్టీ నాయకులు పై ఫోన్ టాపింగ్ పాల్పడ్డారని అభియోగాలు రావడంతో ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ సిట్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోన్ టాపింగ్ జరిగిందని మీడియా ముందు మాట్లాడినారు. ఈ విషయం మీద మహా న్యూస్ టీవీ లో రావడంతో బి.ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు మహా న్యూస్ కార్యాలంపై దాడి చేసి కార్యాలయంలోని కార్లను, ఫర్నీచర్ను ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి బీఆర్ఎస్ పార్టీ నాయకుల మీద చట్టపరమైన చర్యలు తీసుకొని, పత్రికా మీడియా స్వేచ్ఛను కాపాడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



# ఘనంగా మాజీ ప్రధాని పివి నరసింహారావు జయంతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)
బహుముఖ ప్రజ్ఞాశాలి భారతదేశపు మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పివి నరసింహారావు 14వ జయంతి బ్రాహ్మణ సమాఖ్య , ప్రకాశం జిల్లా బ్రాహ్మణ ప్రముఖుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆదేశాల మేరకు ఒంగోలు పట్టణంలోని రంగారాయుడు చెరువు ముందున్న కూడలిలో ఉన్న భారతరత్న పీవీ నరసింహారావు కాంక్ష విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ ప్రముఖులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు టీవీ శ్రీరామ్ మూర్తి, రాష్ట్ర మహిళా కార్యదర్శి కామరాజు గడ్డ కుసుమకుమారి, రాష్ట్ర బ్రాహ్మణ సమాఖ్య ఉపాధ్యక్షులు నగర కార్పొరేటర్ ఆదిపూడి గిరిజ శంకర్ శాండిల్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ ప్రముఖులు ఎస్వీఎస్ సుబ్బయ్య, పొన్నలూరి పని, మహంకాళి శేషయ్య, గంజం రంగరాజు, శ్రీనివాస్ శాస్త్రి, శివయ్య, దేవరకొండ సుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ నాయకురాలు సుజాత, ముక్తినూతల పాటి వాసు, బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు పాల్గొని నరసింహారావు గొప్పతనం గురించి తెలియజేస్తూ వారి ఆశయాలు నెరవేర్చాలని కోరారు.

# యర్రగొండపాలెం మండలంలోని టీడీపీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక పూర్తి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జూన్ 28)
యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో యర్రగొండపాలెం మండలంలోని టీడీపీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక పూర్తి అయినందున నేడు కేంద్ర పార్టీ కార్యాలయ ఆదేశాల మేరకు వచ్చిన మండల పరిశీలకులు, జరుగుమల్లి మండల టీడీపీ అధ్యక్షులు పోకూరి రవీంద్ర బాబు, యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు మండలంలోని గోళ్ళవిడిపి, గంగాపాలెం (అయ్యంబొట్లపల్లి), బోయలపల్లి, గురిజేపల్లి, నరసాయపాలెం, వీరభద్రాపురం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ వారికి నియామక పత్రాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# బేస్తవారిపేట విశ్రాంత ఉద్యోగుల సంఘ ఎన్నికలలో అధ్యక్షులుగా కోటారెడ్డి





(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జూన్ 28)
బేస్తవారిపేట విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం శనివారం ఎన్నికైంది. అధ్యక్షులుగా కోటారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కే సి హెచ్ వెంకట రామయ్య, టెజరర్ గా ఎస్ నందిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా వీరనారాయణ, బిపిఎల్ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా సానే రంగనాయకులు, కొంగలవీటి రమణారెడ్డి, పి పాండురంగస్వామి, డి ఖాశీం పీరా, జాయింట్ సెక్రెటరీలుగా కే విజయభాస్కర్‌రెడ్డి, బి వి రామయ్య, ఆవులయ్య, మిస్సమ్మ, కార్యనిర్వహక కార్యదర్శిగా జలపాటి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు రవీంద్రనాథ్‌రెడ్డి రంగయ్య తెలిపారు. ఎన్నికల పరిశీలకులుగా సాన విశ్వరూపాచారి ప్రకటించారు. కార్యక్రమానికి మొత్తం 60 మంది సభ్యులు హాజరయ్యారు.

# విద్యకే కూటమి ప్రభుత్వం మెదటి ప్రాధాన్యత విద్యాశాఖలో మంత్రి లోకేశ్

## విప్లవాత్మక మార్పులకు శ్రీ కారం చుట్టారు

## రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాలో శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జూన్ 28)
విద్యకే కూటమి ప్రభుత్వం మెదటి ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం మండలంలోని కూచిపూడి జడ్పీ హైస్కూల్ ని ఆయన మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సౌకర్యాలు, బోధనా తీరును మంత్రి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లపై విద్యార్థులు, తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యాశాఖలో మంత్రి లోకేశ్ విప్లవాత్మక మార్పులకు శ్రీ కారం చుట్టారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం అమలు చేస్తున్నామన్నారు. వైసీపీ హయాంలో నాడు నేడు పేరుతో ప్రభుత్వ నిధుల్ని దోచుకోవడం తప్ప విద్యార్థులకు చేసిందేమీ లేదు. మద్రిపూడి హైస్కూలులో త్వరలో అదనపు భవనాలు నిర్మిస్తామని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి అన్నారు.





# విద్యార్థుల కోసం బస్సు నడపాలి

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జూన్ 28)
యర్రగొండపాలెం నుంచి ఒంగోలు వరకు బస్ సర్వీస్, దోర్నాల నుండి తమ్మడపల్లి వయా సానికవరం హై స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం సర్వీసు నడపాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఒంగోలులోని ఆర్టీసి రీజనల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం ప్రకాశం జిల్లా ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సత్యనారాయణను కోరారు. ఈ విషయమై గత రెండు నెలల క్రితం జిల్లా ఇంచార్జి మంత్రి దృష్టికి సమస్యను తీసుకు వెళ్లగా సానుకూలంగా స్పందించిన మంత్రి సర్వీస్ ఏర్పాటుకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ విషయమై యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు రీజినల్ మేనేజర్‌ని కలవగా జులై మొదటి వారంలో రెండు సర్వీసులను నడుపుతామని హామీ ఇచ్చారని ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు తెలిపారు.



# వెంకటరమణను పరామర్శించిన శ్రీ కృష్ణ సేవా సంఘం సభ్యులు

## పట్టణ సీఐ సుబ్బారావు చేతులమీదుగా ఆర్థిక సహాయం

(షణ్ముఖ వెలు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 28)
మార్కాపూరం పట్టణానికి చెందిన గొర్ల వెంకటరమణ యాదవ్ పెద్దారవీడు మండలం పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. గత 20 రోజుల క్రితం డ్యూటీలో ఉండగా యాక్సిడెంట్ జరిగి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గొర్ల మండి యాదవ సోదరులు మరియు శ్రీకృష్ణ సేవా సంఘం సభ్యులు శనివారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆర్థిక పరిస్థితి శ్రీ కృష్ణ సేవా సంఘం, గొర్ల మండి యాదవ సోదరులు వారి కుటుంబ సభ్యులకు 65000 రూ చేయూత మార్కాపురం సిఐ సుబ్బారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ్ సోదరులు పాల్గొన్నారు.





# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 28)
జులై 5న మాచర్ల మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో జరిగే జాతీయ లోక్ అదాలత్ పై మండల న్యాయసేవా సమితి కమిటి అధ్యక్షులు,ఆదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శ్రీనివాస్ కళ్యాణ్ అన్నారు. కోర్టు ఆవరణలో జడ్జి శ్రీనివాస కళ్యాణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి పోలీస్, న్యాయవాదులు కృషి చేయాలన్నారు.కోర్టులు చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని, డబ్బును వృదా చేసుకోవద్దన్నారు. ఇరుపక్షాలు రాజీ చేసుకోసుకొని కేసులు పరిష్కరించుకోవాలని, కేసుల పరిష్కారానికి జాతీయ అదాలత్ దోహదపడుతుందని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి తిరునాళ్లపై అధికారులతో చీఫ్ విప్ జీవి సమీక్ష

**భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి**
**అధికారులు సమన్వయంతో బాధ్యతగా పనిచేయాలి**
**కొండపైకి ఆర్టీసీ బస్సు సౌకర్యం**
**30 వేల మందికి అన్నదానం**





**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూన్ 28)**

జులై 6వ తేదీన వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి తిరునాళ్ల తొలి ఏకాదశి పండుగను అత్యంత వైభవంగా జరిపేందుకు అధికారులు సమిష్టిగా పనిచేసి భక్తులకు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆదేశించారు. తొలి ఏకాదశి కొండ తిరునాళ్ల సందర్భంగా శనివారం మునిసిపల్ సమావేశ మందిరంలో నరసరావుపేట ఆర్డీవో మధులత అధ్యక్షతన అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి అత్యంత చారిత్రాత్మక చరిత్ర కలిగి ఉందని, స్వామివారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకునేందుకు వేలాదిగా తరలివస్తారని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, అందుకు అధికారులు బాధ్యతగా సమిష్టి కృషితో సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. పట్టణంలోని దేవాలయాలు, కొండ వద్ద, పట్టణంలోని పరిచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెట్ల మార్గంలో వెళ్ళు భక్తులతో పాటు, మెయిన్ బజార్ నుండి చిన్న కొండపైకి వెళ్లే భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే భక్తులకు మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ను ఆదేశించారు. దేవాలయం పరిసర ప్రాంతాల్లో పూజా సామాగ్రి అధిక రేట్లకు విక్రయించకుండా, భక్తులు క్యూ సిస్టంలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించే విధంగా దేవాదాయ శాఖ అధికారులు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఘాట్ రోడ్డులో మరమ్మత్తు పనులు వెంటనే చేయాలని పి ఆర్, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. తిరునాళ్ల రోజు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తొలి ఏకాదశి తిరునాళ్ల రోజు స్వామివారిని దర్శించుకునేందుకు 35 కు పైగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అవసరమైన చోట కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ తదితర స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి భక్తులకు త్రాగునీరు, అన్నదాన ప్రసాదాలు, సౌకర్యాలు కల్పిస్తూ సేవలు అందించడం అభినందనీయమన్నారు. 30 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. నరసరావుపేట ఆర్డీవో మధులత మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులందరూ సమన్వయంతో వినుకొండ రామలింగేశ్వర స్వామి తొలి ఏకాదశి తిరుణాలను విజయవంతం చేసే విధంగా పనిచేయాలని కోరారు. సమీక్షా సమావేశంలో జిడిసిసి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, మునిసిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, తాసిల్దార్ సురేష్, ఎండోమెంట్ ఈవో, ఆలయ కమిటీ అధ్యక్షులు, వినుకొండ నియోజకవర్గం లోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లీలా జయకృష్ణమాచార్యకి ఉత్తమ సేవా పురస్కారం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)**

శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కంకిపాడు వాస్తవ్యులు బ్రహ్మశ్రీ కొండిపర్తి లీలా జయకృష్ణమాచార్యకి ఉత్తమ సేవా పురస్కారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వ వికాస భారతి సేవా సంస్థ వ్యవస్థాపకులు పోతులూరి శివబ్రహ్మాచార్యులు, విశ్వ వికాస భారతి సేవా సంస్థ గౌరవ సలహాదారులు దేపూరి వెంకట్రావు, ఉమ్మడిసింగ్, కాళేశ్వరశర్మ, బంగారు కల్యాణ్ కుమార్, విన్నకోట శశి, కోడూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రేషన్ షాపులను తనిఖీ చేసిన తహశీల్దార్ షేక్ నాగూల్ మీరా



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 28)**

మండలంలోని హనుమంతునిపాడు, తిమ్మారెడ్డిపల్లి, నల్లగండ్ల రేషన్ షాపులు, పోలింగ్ బూతులను శనివారం తహశీల్దార్ షేక్ నాగూల్ మీరా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రేషన్ షాపుల యందు స్టాక్ వివరములు, పంపిణీలను పర్యవేక్షించారు. అదే విధంగా సదరు గ్రామాలలోని పోలింగ్ బూతులను సందర్శించి వాటి యందు సౌకర్యములను, ఓటరు వివరాలను బీఎల్‌వోల నుంచి అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ వెంట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించిన విజిలెన్స్ అధికారులు

**రెండు షాపుల పై కేసులు నమోదు**



**(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 28)**

కంభం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో శనివారం విజిలెన్స్, ఎన్ఫోస్మెంట్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా పట్టణంలోని విజేత ట్రేడర్స్ , రంగస్వామి ట్రేడర్స్ లలో సరైన పత్రాలులేని కారణంగా ఒక దుకాణంలో 5 టన్నులు మరో దుకాణంలో 16 బస్తాలు సీజ్ చేసామని అంతేకాకుండా ఈ రెండు దుకాణాలపై 6ఏ కేసులు నమోదు చేశామని అధికారులు తెలిపారు.

## పూడిక తీయకపోవడంతో మురికి కుంటలుగా మారుతున్న రోడ్లు





**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 28)**

మాచర్ల పట్టణం జమ్మలమడక గ్రామంలోని ఎస్సీ కాలనీకి వెళ్లే దారిలో సైడ్ కాలవలోని మూరికి పేరుకుపోవడం వల్ల మురుగునీరు రోడ్లపైకి ప్రవహించడం వలన అంగన్వాడి స్కూల్ కి వెళ్లే చిన్నపిల్లలు గర్భిణీలు, పాదాచారులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నాయి. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళిన నిమ్మకి నీరు ఎత్తినట్లుగా ప్రవర్తించడం బాధాకరమని కాలనీవాసులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని మురుగు కాలువలను శుభ్రం చేయవలసిందిగా కాలనీవాసులు వేడుకుంటున్నారు.

## మున్సిపాలిటీని అభివృద్ధి చేయడమే ముఖ్య లక్ష్యం

**కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 28)**

కనిగిరి పట్టణంలోని వార్డులల్లో రహదారులకు ఇరువైపులా పిచ్చిచెట్లు,ముళ్లకంపలు దట్టంగా పెరిగిపోయిన వాటిని తొలగించి పట్టణాన్ని అభివృద్ధి చేయనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి పట్టణంలోని 16వ వార్డులో చిల్ల చెట్లు పిచ్చి చెట్లు పెరిగిపోయి రాకపోకలు ఇబ్బంది కరంగా ఉందని మున్సిపల్ చైర్మన్‌కు ఫిర్యాదు చేయగా జేసీబి సహాయంతో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాన్ని శుభ్రపరిచడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూపరిసరాలు పరిశుభ్రముగా ఉండుట ద్వారా సీజనల్ వ్యాధులకు దూరమౌతామని అన్నారు. కనిగిరి పట్టణంలోని వారులల్లో రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చిల్ల చెట్లు పిచ్చి మొక్కలు కొమ్మలు వ్యాపించడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నాని రోడ్డుకు ఇరువైపులా రహదారిపై వ్యాపించి ఉన్న పిచ్చి మొక్కలను,ముండ్ల చెట్ల కొమ్మలను జేసీబి సహాయం తో తొలగించడం జరిగింది. దీంతో రహదారి ఎప్పటిలాగా విశాలంగా మారడంతో వాహనదారులు, పాదాచారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రటేరీ రాజశేఖర్, పులి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## 200 ఏళ్ల నాటి పురాతన వినాయక విగ్రహం లభ్యం

**(షణ్ముకఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జూన్ 28)**

యర్రగొండపాలెం పట్టణంలోని కోనేరు ఆధునికీకరణ పనులకు శ్రీకారం చుట్టి టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 2వ రోజు 200 ఏళ్ల నాటి పురాతన ఒకే రాతి రాయి పై చెక్కిన వినాయక విగ్రహం తవ్వకాలలో బయట పడింది. యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు గారు మరియు పార్టీ శ్రేణులు ఈ పురాతన విగ్రహాన్ని, కోనేరు పనులను పరిశీలించారు. ఈ విగ్రహాన్ని చూడటానికి గ్రామంలోని ప్రజలు భారీగా కోనేరుకు చేరుకొని పరిశీలించారు.





## పంచాయతీ రాజ్ ఉద్యోగులపై ఒత్తిడి

**చెత్త సేకరణ ఆదేశాలతో అసంతృప్తి**
**డివిజనల్ పంచాయతీ అధికారికి వినతి పత్రం**




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 28)**

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు పని ఒత్తిడితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇంటింటికీ చెత్త సేకరణ ప్రక్రియను సుస్థిరంగా మార్చాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం ఉన్నతమైనదే. కానీ దాన్ని అమలు చేసే పద్ధతి పై తమ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తక్షణమే తమపై ఒత్తిడి తగ్గించాలని కోరుతూ పొదిలి మండల పరిషత్ కార్యాలయంకు వచ్చిన కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులురెడ్డిరెడ్డి, ఎంపిడిఓ శోభన బాబులకు పొదిలి మండల పంచాయతీ కార్యదర్శులు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఉద్యోగులు ఫీల్డ్లో ఉన్న వాస్తవ సమస్యలు పట్టించుకోకుండా, ఉన్నతాధికారులు రోజూ ఉదయం 7 గంటలకే చెత్త సేకరణ పర్యవేక్షణకు ఫోటోలు, కాల్స్ ధృవీకరణలను డిమాండ్ చేస్తున్నారు. మహిళా ఉద్యోగులు పిల్లల స్కూల్ తయారీ, కుటుంబ బాధ్యతలతో ఈ ఆదేశాన్ని పాటించడం కష్టమవుతోందని తెలిపారు. 9 సంవత్సరాలుగా మరమ్మతు లేని ట్రైసైకిళ్ళతో ఫీల్డ్ పని చేయాలి. ఇప్పుడు ఉదయం 7 గంటలకే ఫోటోలు పంపమంటున్నారు. ఇది నిరంతర ప్రక్రియ, ఆపరేషన్ కాదు. గ్రీన్ అంబాసిడర్ల కొరత, జీతాలు తాత్కాలికంగా చెల్లించడం వంటి సమస్యలు ఇంకా పరిష్కరించకుండానే ఒత్తిడి మాత్రం పెంచారన్నారు. ప్రజల సర్వేలో తక్కువ స్కోరు వచ్చినప్పుడు ఉద్యోగులమైన తాము చీవాట్లు పడుతున్నామన్నారు. ఉద్యోగులు ఇప్పుడు సామూహిక సెలవుల దిశగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వం క్షేత్ర స్థాయి సవాళ్లను అర్థం చేసుకుని, వ్యవస్థాపకమైన పరిష్కారాలతో ముందుకు వెళ్లాలని వారు డిమాండ్ చేశారు. పరిశుభ్రత మిషన్ సాఫల్యం కోసం ఉద్యోగుల సహకారం అత్యవసరం. కానీ అది వారి పై పని వత్తిడితో ఫలించదన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో మండల పంచాయతీ కార్యదర్శులు ప్రసన్న కుమార్, ఎం పద్మ , సిహెచ్ రాజేష్, జి రజినీ, పి నాగేంద్రరావు, శేషగిరి ,ఎం సునీత, బి పవన్, బి గోపిరాజు, యన్ శ్రీనివాస్, ఈవి శేషయ్య తదితరులు ఉన్నారు.

..................

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com